నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
సోమవారం
2,జూన్,2025

# ప్రజల హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కారు

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 1:-** ప్రజా, కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం రాంనగర్, మిర్యాలగూడ మండలంయాద్గార్ పల్లి గ్రామంలో జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని కొనసాగించి పేద ప్రజల పక్షాన నిలబడి సమస్యల పట్ల అనునిత్యం ప్రజా పోరాటాలు చేసి నా చరిత్ర సిపిఐకి ఉందన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థలు అనుకూలంగా పనిచేస్తున్నారు తప్ప పేద ప్రజలు, రైతులు, కార్మికులు రోడ్డున పడి వేసి వారి మీద నల్ల చట్టాలను తీసుకొచ్చి బలి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులు హక్కుల కోసం వందల సంవత్సరాల క్రితం ప్రజా పోరాటాలు చేసి వారి హక్కులు సాధించుకుంటే ఆ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉన్నది తప్ప పేద ప్రజల సంక్షేమం పథకాల విషయంలో ముందుకు పోయే ప్రయత్నం చేయట్లేదన్నారు? నిత్యవసర వస్తువుల సరుకులు ధరలు అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు? సమావేశంలో వారు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ వల్లంపట్ల



వెంకన్న ఎస్కే పాషా ఎస్కే జానీ, అప్పారావు, బేగం పాల్గొన్నారు

# 4 గురు పోలీసు సిబ్బందికి రాష్ట్ర స్థాయి పోలీసు సేవా పతకాలు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**025 సంవత్సరం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు నందు సూర్యాపేట జిల్లా పోలీసులకు పోలీసు సేవా పతకాలు వచ్చాయి. 1. సాగర్ రావు, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్., 2.వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్, 3. లింగయ్య హెడ్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ పోలీస్ విభాగం. 4.నాగమోహన్, కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ పోలీస్ విభాగం.అవార్డు పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# చేనేత కార్మికులకు లక్ష లోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని వినతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్01:**ప్రభుత్వం ప్రకటించిన విధంగా చేనేత కార్మికులకు లక్షలోపు రుణమాఫీ నీ వెంటనే అమలు చేయాలని గురువారం పురపాలక కేంద్రానికి చెందిన చేనేత నాయకులు కొంక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భువనగిరిలోని చేనేత, జోలి కార్యాలయంలో జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని ఆయన అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 9న చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటికి జీవో ఇచ్చి నెలరోజులు అవుతున్న ఇంతవరకు ఏ విధమైన రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయలు ఉన్న లక్ష రుణమాఫీని చేయడానికి ఆదేశాలు జారీ చేసిన కార్మికులకు ఎలాంటి రుణమాఫీ జరగలేదని ఆయన తెలిపారు. జీవో ప్రకారం వెంటనే రుణమాఫీని కార్మికులకు అందించే విధంగా బ్యాంకు మేనేజర్లపై ఒత్తిడితే ఇచ్చి కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వారితో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మిరియాల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్






**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 01:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.నేడు సోమవారం జరగ నున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయని తెలిపారు.సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9:45 గంటలకు ముఖ్య అతిథిగా ఆలేరుఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల.ఐలయ్య తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళు లర్పిస్తారని10 గంటల నుంచి 10:10గంటల లోపు జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారని అన్నారు.అనంతరం 10:10 గంటల నుంచి 10:30 గంటలవరకు జిల్లాఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారన్నారు. ఈసందర్భంగా 10:30 గంటల నుంచి 10:45 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ10:45 గంటల నుంచి 10:55 గంటల వరకు బహుమతుల ప్రదానం జరుగుతుందన్నారు. తదనంతరం 10:55 గంటల నుంచి 11 గంటల వరకు ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటుచేసిన స్టాల్లసందర్శన ఉంటుంది.అని తెలిపారు.ఈవేడుకల అనంతరం అధికారులకు, మీడియా ప్రతినిధులకు హైటీ ఏర్పాటు చేయడమైనదని.ఈకార్య క్రమంలో అధికారులు, మీడియాప్రతినిధులు తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# తెలంగాణ ఆవిష్కరణ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 01:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను సోమవారం నుండి లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్లి ఆదివారం తెలిపారు.ఈ నేపథ్యంలో జనగామనియోజక వర్గంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మధ్యాహ్నం 3గంటలకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్లమంజూరు ఉత్తర్వులను ఇవ్వనున్నారు అని తెలిపారు.అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని పాలకుర్తి రోడ్డులో గల సిరిపురం గార్డెన్స్లో సాయంత్రం4 గంటలకు స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందజేయనున్నారని వెల్లడించారు.అదే విధంగా పాలకుర్తి నియోజక వర్గంలోని బషరత్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 3 గంటలకు అర్హులకు స్థానిక ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## ఘనంగా పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

# పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు







**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అభిమానులు నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఖమ్మం రోడ్ లో ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు షారుక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేశారు.అయన నివాసం వద్ద అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య రక్తదాన శిబిరం భారీ ఎత్తున నిర్వహించి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నా జన్మదినం అంటే కేవలం ఉత్సవాలే కాదు సేవా కార్యక్రమాలు జరపడంలో కూడా మేము ముందుంటామని తెలియజేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా అభిమానులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తున్నాడని తెలియజేశారు. 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు రైతులకు రుణమాఫీ, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తూ 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల రూపాయలు కార్పొరేట్ వైద్యం, పేద ప్రజలకు బుక్కడు అన్నం పెట్టడానికి సన్న బియ్యం పథకం ఇలా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు చేపడుతున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు.నా కార్యకర్తలు అభిమానులు ఆశీర్వాదంతోనే నేడు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం జరిగిందన్నారు.రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నా మొదటి పుట్టిన రోజు ను ఇంత ఘనంగా నిర్వహించిన అందరికీ జీవితకాలం రుణపడి ఉంటాను అన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్ధి పొంది పార్టీకి ద్రోహం చేస్తున్నానన్నారు,మేమే నాయకులమని చెప్పి కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకులుగా ముందుకు వస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరు అధైర్య పడొద్దు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నా కార్యకర్తలకు అభిమానులకు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం: టిఎస్ యుటిఎఫ్



**మంగపేట, ఏప్రిల్ 01(నవభూమి):** టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఆదివారం మంగపేట మండలంలో టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా పక్షాన ప్రచారజాతాను నిర్వహించారు. ఈ ప్రచారజాత కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పోడెం మేనక మండల కేంద్రంలో జడ్పి హెచ్ ఎస్ వద్ద జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే భాధ్యతను టిఎస్ యుటిఎఫ్ తీసుకోవడం చాలా సంతోషకరం, టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తలను, నాయకులను అభినందించారు.ఈ ప్రచార కార్యక్రంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ సమాజహితంకోసం ప్రభుత్వ బడిలో నమోదు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని, మానవతా విలువలతో కూడిన విద్య దొరుకుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలతోపాటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు ఐ ఎఫ్ టి ప్యానెల్స్ ను అన్ని పాఠశాలలకు సమాకూర్చారని, ఉన్నత విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సేవలు వినియోగించుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన ఊరిబడిలో మన పిల్లలను చేర్పించి మన బడి ని మనమే కాపాడుకువాలని కోరారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమ ప్రచారకార్యక్రమం మంగపేట, కమలాపురం, బోరనర్సాపురం, కొత్తపేట, తిమ్మంపేట, మల్లూరు,కొత్తమల్లూరు చుంచుపల్లి,వాడగూడెం, రమణక్కపేట మరియు రాజుపేట వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. సమ్మయ్య, జిల్లా కోశాధికారి ఎం. వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, జడ్పి హెచ్ ఎస్ కమలాపురం హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్, మంగపేట మండల అధ్యక్షులు జి. పురుషోత్తం, నాయకులు గడ్డం శ్రీనివాస్, మల్లం నరేష్, రమేష్,జోష్టనేశ్వర్, ప్రేమ్ కుమార్, కె. సారయ్య, వెంకటేశ్వర్లు,సతీష్ రమేష్, రామనాధం, వేణు, విజయకుమారి, మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణలో

# ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

డిఈఓ భోజన్న






**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 01:**బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని డిఈవో బోజన్న అన్నారు.జిల్లా విద్యా శాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నెల్లుట్లనందు కేజీబీవీ, మోడల్ స్కూల్, సాంఘీక సంక్షేమ పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి,జీసీడివో గౌసియ బేగం,ప్రజ్వల చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ ఆంథోనీ రెడ్డీలతో కలసి డిఈవో బోజన్న ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.దేశ భవిష్యత్తు నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.కానీ దురదృష్టవశాత్తు కొంతమంది వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు.పాఠశాలల్లో చదువుతో పాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగతశుభ్రత శరీర పెరుగుదల మార్పులు దాని పర్యవసనాల గురించి వివరించాలని ఆన్నారు.పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ కండక్ట్ చేసినప్పుడు పర్సనల్ విషయాలను చర్చించాలని అలాగే బాల్య వివాహాలను నిరోధించాలన్నారు,లైంగికదాడిబాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివ రించాలన్నారు.సైబర్ ట్రాఫికింగ్ అనేదిచాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య అని మొబైల్ అనేది నిత్య జీవితంలో భాగం అయిందన్నారు.దీన్ని వాడడంద్వారా వచ్చేనష్టాలనువివరించాలని.సోషల్మీడియా ద్వారా జరుగుతున్న నిజమైన వార్తలను వారికి వివరించి దాని నుండి బయట పడే లాగామోటివేషన్చేయాలన్నారు.ఈసందర్భంగా జీసీడివో గౌసియా బేగం మాట్లాడుతూ,పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098,100,181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్ను ఉపయోగించాలనిసూచించారు.ప్రతి వారంఉపాధ్యాయులు పాఠశాలలో ఒక కొత్త విషయంపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత శుభ్రత, ఆపద సమయంలో ఎలా రిపోర్ట్ చేయాలో చెప్పాలన్నారు..ఈసందర్భంగా,ప్రజల సంస్థ చీఫ్ ఆపరేషన్స్అధికారి ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ,ప్రజ్వల సంస్థ మనుషుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సంస్థ అని. పద్మ శ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 30వేల మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల టీచర్స్కు అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ట్రాఫికింగ్ చట్టాలు (భారతీయ న్యాయ సంహిత%×%ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్,, ప్రీవెన్షన్ అఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ ఆఫన్స్ యాక్ట్, జేజే – జూవినల్ జస్టిస్ యాక్ట గురించి వివరించారు. ఈ శిక్షణలో లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రేసంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించడం జరిగిందన్నారు.శిక్షణ అనంతరం రిసోర్స్ పర్సన్స్ ను విద్యశాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందన్నారు.ఈశిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంఓ శ్రీనివాస్, ,స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ కోఆర్డినేటర్ రాము, జనగామ జిల్లా నుండి కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిఎంపిఎస్ సదస్సును జయప్రదం చేయండి..

**భువనగిరి-నవభూమి :**జూన్ 4వ తేదీన గొర్రెల మేకల పెంపకందారుల సంఘం 4వ సదస్సును జయప్రదం చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ కోరారు. ఆదివారం భువనగిరి మండలంలోని తాజ్పూర్, అనంతారం, రామచంద్రపురం, పెంచుకల పహాడ్, రామకృష్ణాపురం, చందుపట్ల, వీరవెల్లి గ్రామాలలో కరపత్రాలు ఆవిష్కరించి, మాట్లాడారు. భువనగిరి తాసిల్దార్ కార్యాలయం ముందు జూన్ న4 వ తేదీ అనగా బుధవారం రోజున ఉదయం 11 గంటలకు టీవీఎన్ జీవో భవన్ కార్యాలయంలో జరిగే గొర్రెల మేకల పెంపకం దారుల ధర్నా సదస్సు జయప్రదం చేయాలని, గొర్రెల మేకల పెద్దపందాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు.

# విజయ్ దంత వైద్యశాల ప్రారంభం





**కోదాడ జూన్ 1 (నవభూమి ప్రతినిధి):**పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ రాజీవ్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన విజయ్ దంత వైద్యశాలను ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక హంగులతో దంత వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ దంత వైద్యశాలలో అడ్వాన్సుడ్ డిజిటల్ ఎక్సరే, రోటరీ రూట్ కెనాల్ ట్రీట్మెంట్, ఇంప్లాంట్ ట్రీట్మెంట్, దంతాలకు సంబంధించిన ప్రతి ఒక్క ట్రీట్మెంట్ పేదలకు అందుబాటు ధరలోనే అందిస్తున్నట్లు తెలిపారు. దంత వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత డెంటల్ చెక్ ప్ నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎర్రమల ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు విజయకుమార్, నాగేంద్ర, నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ లు యరమాల సుశీల బెంజిమెన్, ముంద్ర రంగారావు, అల్సగాని శరభయ్య, మేకల ప్రతాప్, మేకల వెంకట్రావు, ముంద్ర శివరామకృష్ణ, ఏ గురవయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

**అచ్చంపేట-నవభూమి** :50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీభవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట టీఎన్జీవో భవన్లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు బోర్డు నుండి డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ బోర్డును ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పై ఉందని అన్నారు.కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిజమైన కార్మికులు లబ్ధి పొందే విధంగా లేబర్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హత లేని వారందరూ కూడా లేబర్ కార్డు లు తీసుకోవడం వల్ల సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు బోగస్ కార్డుల పై సమగ్ర విచారణ జరిపించి వాటిని తొలగించాలని లేబర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు %ూ×ఖజ% జిల్లా నాయకులు పెర్ముల గోపాల్, ఎస్ మల్లేష్, ఆర్ కృష్ణ ,కే చంద్రం ,శివరాజు, లచ్చులయ్య ,ఎం రాములు, డి తిరుపతయ్య, సైదమ్మ, రుక్కి, శాంతమ్మ, దేవేందర్, జగన్, సైదులు, కృష్ణ , సునీత తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల యాక్షన్ ప్లాన్..

**భువనగిరి-నవభూమి** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం యందు అధికారులు మరియు సిబ్బందితో కమీషనర్ జి. రామలింగం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీయుత కమిషనర్ గారు మాట్లాడుతూ ఇట్టి 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం 51 యాక్టివిటీస్ ఉన్నారన్నారు. ఈనెల 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయనానారు. అందులో భాగంగా ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పరణమైన పనులు, పెద్ద మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, పడి పడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాల, వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహింస్తామన్నారు. స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్, భువన్ సర్వే, ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట, లోతట్టు ప్రాంతాలు పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం, మురికి కాలువ మరియు నాళాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపెయిన్ నిర్వహించటం, ఇంకుడు గుంతల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి చేయుట, వన మహోత్సవం నిర్వహించుట, ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పిక్కర్స్, క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం మొదలగు పనులను చేస్తామన్నారు. పట్టణంలో అమలు చేయుటకు గాను వాటి అధికారులకు మరియు రిసోర్స్ పర్సన్ లకు కమిషనర్ దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఇట్టి వంద రోజులు ప్రణాళికలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయాలని మరియు ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు ప్రజలందరూ ఇందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
సోమవారం
2,జూన్,2025



## కుల సంఘాల యువకులకు వాలీబాలి కిట్టు పంపిణి

**మంగపేట,ఏప్రిల్ 01(నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండలం పోదుమూరు గ్రామం లో ఆదివారం బీసీ యువకులకు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఏమార్పియస్ జిల్లా ప్రధానకార్యదర్శి వాడబలిజ సంఘం జిల్లా అధికారప్రతినిధి గార్ల ఆధ్వర్యంలో మంగపేట ట్రైనింగ్ ఎస్సై నరేష్ చేతుల మీదుగా పోదుమూరు యువకులకు వాలీబాల్ కిట్టు క్రికెట్ బ్యాట్ బాలు కిట్ ను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు చెడు వ్యవహారకు బానిసలు కాకుండా స్పోర్ట్స్ మీద ఆలోచన ఉండాలి స్పోర్ట్స్ తో యువకులు అత్యంతగా ఎదగాలని ఏదైనా యువకులతోనే సాధ్యం అవుతుంది రాబోయే రోజులలో యువకులకు ఎప్పుడు కుల సంఘాల నాయకులు ఆట సామాగ్రి యువకులకు మా వంతుగా సహాయం సహకారంగా చేయడానికి అందుబాటులో ఉంట్టాం యువకులు ఆటలలో ఉన్నత స్థాయికి ఎదగాలలి అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏమార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ, వాడబలిజ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కళల రాంబాబు, యువకులు ఎట్ల అశోక్, గగ్గురి మహేష్, ఎర్రవుల సమ్మయ్య, ఎర్రవుల లక్ష్మణ్, పానేం మదనయ్య, తిప్పని శ్రవణ్, ఎర్రవుల వెంకటేష్, గగ్గురి రఘు, ఎట్ల రాజు, బద్ది పాపారావు, ఎర్రవుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగక పోవడంతో

# పేరుకుపోయిన సమస్యలు

◆ 11 ఏళ్లుగా జరగని అభివృద్ధి, సంక్షేమం :మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




**మిర్యాలగూడ నవభూమి, జూన్ 1:-** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పెరిగి పోతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చేదనీ రాకుండా పోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని దీనివల్ల ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడం లదని విమర్శించారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దీని వలన పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందటంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. మహిళల కు ఇచ్చే మహాలక్షి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలను నిర్వీర్యం చేస్తున్నదని, ప్రైవేట్ పరంకు ప్రోత్సహిస్తున్నదన్నారు. అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులున్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రార్ధన తీయడం లేదని లిఫ్టుల ఇరిగేషన్ నిర్వహణ బాధ్యత చేపట్టడం లేదని, కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, బంటు రామారావు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో 1994-95 బ్యాచ్ 30వ వార్షికోత్సవ సమ్మేళనం






**మహబూబాబాద్ టౌన్ జూన్ 01, నవభూమి ప్రతినిధి:** జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల 30వ వార్షికోత్సవ సందర్భంగా ఒక ఘనమైన సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులైన కె. నరసింహారెడ్డి, శ్రీ వై. రామనర్సయ్య, వై. నాగేందర్, పీఈటీ కొమరయ్య, ఆర్. శ్రీధర్ రెడ్డిలను పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ గత అనుభవాలను, పాఠశాల రోజుల స్మృతులను గుర్తు చేసుకుని ఆనందించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పాషా, శ్రీనివాస్ రెడ్డి, మాధవి, శ్రీదేవి, అనిత తదితరులు పాల్గొని వేడుకను స్మరణీయం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య జరిగిన ఆత్మీయ సంభాషణలు, గత జ్ఞాపకాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణను జోడించాయి.

## మేడారంలో ఘనంగా విత్తన పండుగ..



**తాడ్వాయి-నవభూమి :** మేడారంలో సమ్మక్క పూజారులు విత్తన పండుగ పూజా కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదట కీర్తిశేషులు సిద్ధబోయిన లక్ష్మణరావు ఇంటి నుండి బయలుదేరి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రోహిణి కార్తె సందర్భంగా పూజారులు, స్థానిక ఆదివాసి కుటుంబాలు, వారి పిల్లలు గ్రామంలోని బొడ్రాయి వద్ద పసుపు కుంకుమ సమర్పించి పూజలు చేశారు. కూళ్లను యాటలను మొక్కుకున్నారు. డప్పు చప్పులతో మేడారం సమీపంలోని అడవిలో వన భోజనాలకు వెళ్లారు. వనంలో (అడవిలో) కొత్త పందిరి వేసి ప్రకృతి దైవాలకు పసుపు కుంకుమ కళ్ళు సారా సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజలు ఆదివాసీ పెద్దలు గ్రామస్తులు విత్తనాలు నాటేందుకు ముందుగా వర్షాలు ఏ కార్తిలో బాగా పడతాయని కొత్త మట్టికుండలో నీటిని పోసి ఒక్కొక్క కార్తి పేరు చెబుతూ విప్ప పూలను అందులో వేశారు. ఆ నీటిలో పూలు పైకి తేలితే వర్షాలు అనుకూలంగా పడతాయని, మునిగిపోతే వర్షాలు బాగా కురువవు అని గుర్తించడం ఆనవాయితీగా వస్తుందని ఆదివాసీలు వెల్లడించారు. పూజారులు పెద్దలు కలిసి ఎర్రగుడ్డలో ఇప్ప పూలతో, కొత్త కుండలో వేసి చూశారని తెలిపారు. అనంతరం పూజారులు ఆదివాసి కుటుంబాల వారు వనంలో వంట వార్పు చేసుకుని సకుటుంబ సమేతంగా భోజనాలను ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూజాల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు మునీందర్, మల్లెల ముత్తయ్య, కొక్కర రమేష్, కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన నితిన్, సిద్దబోయిన మహేష్, యూత్ అధ్యక్షులు బోజారావు, సిద్దబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## భట్టుపల్లి శ్రీనివాస్ ఆశయాలను ముందు తీసుకెళ్తాం..



**భువనగిరి-నవభూమి :** అమరజీవి భట్టుపల్లి శ్రీనివాస్ ఆశయాలను ముందు తీసుకెళ్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. ఆదివారం అమరజీవి బట్టుపల్లి శ్రీనివాస్ 14వ వర్ధంతి ని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పతన కార్యదర్శి మాయకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో జహంగీర్ మాట్లాడారు. బట్టుపల్లి శ్రీనివాస్ విద్యార్థి ఉద్యమం కి ఆకర్షితులై విద్యార్థి నాయకుడిగా కార్మిక నాయకునిగా, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పట్టణంలో ఉన్నటువంటి పీడిత ప్రజల హక్కుల కోసం పనిచేశారన్నారు. పేదల కోసం, ఇంటి స్థలాల కోసం, ఇంటి నిర్మాణం కోసం పోరాటాలు నడిపినటువంటి బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయాలను ఆశయ సాధన కోసం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ముందుకు పోవాలని కోరారు. ఆ తర్వాత కౌన్సిలర్ గా ఎన్నికైన కార్మిక సమస్యల కోసం, గ్రామీణ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘమైన పోరాటాలు చేశారన్నారు. స్థానిక సమస్యలపై పట్టణంలోని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూ అధికారులు హామీలు అమలు చేయక నిరాశతో గురి అయిన పట్టణంలోని ప్రజలను ఉద్యమాల వైపుకు నడిపించారన్నారు. మున్సిపల్ ఆఫీస్ ముందు అమర నిరాహార దీక్ష చేపట్టారు. అమర నిరాహార దీక్షకు అధికారులు స్పందిస్తూ శిబిరానికి ప్రభుత్వం అధికారులు శిబిరానికి చేరుకొని ఇంటి స్థలాల కోసం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే సింగన్నగూడెం ఇందిరమ్మ కాలనీలో, హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీలో ఈ రెండు కాలనీలో ఇంటి పట్టాలను అమర నిరాహార దీక్ష వలన సాధించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్ 700 మొదుగుంపల్లి రోడ్ లో 105 మందికి పట్టాలు ఇచ్చరని తెలిపారు. కానీ స్థలం చూపించలేదన్నారు. అమరజీవి బట్టిపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం 700 సర్వే నెంబర్ లోని పేదలను గుడిసెలు వేసుకోవాలని సిపిఐఎం పార్టీ ముందుండి పోరాటాలకు ముందుకు పోవాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టి పల్లి శ్రీనివాస్ సతీమణి బట్టి పల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, సిర్పాంగి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల మాతయ్య, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, వోల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దండుగిరి, చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్, కొత్త లలిత, దండు పద్మారావు, దండు యాదగిరి, ఆడపు యాదగిరి, గంధ మల్ల బాలమణి, దండు స్వరూప, దండు హేమలత, గౌటి మంగా, భట్టి పల్లి నవీన్ కుమార్, దండు దినేష్, బట్టుపల్లి సాయి, బట్టుపల్లి వినయ్, బట్టు కొండయ్య పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం మహబూబాబాద్‌లో ఘనంగా సైకిల్ ర్యాలీ




**మహబూబాబాద్ టౌన్ జూన్ 1, నవభూమి ప్రతినిధి:** ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా, అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ, సైక్లింగ్ శరీర ఆరోగ్యాన్ని, అందాన్ని పెంపొందిస్తుందని, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలిగిస్తుందని, కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ కోచ్ కుమార్ స్వామి, తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన మేడారం షెడ్ల నిర్మాణ పనులు



**తాడ్వాయి-నవభూమి:** మేడారంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఉద్దేశంతో స్థానిక మంత్రి సీతక్క చొరవతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగానే సంవత్సరం ముందుగానే భక్తులకు నీడ కోసం శాశ్వతంగా క్యూలైన్ల పై జీఐ షీట్స్ పనులు రూ.3.80 కోట్లతో పనులు సాంక్షన్ అయ్యాయి. పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ శాఖకు ఈ పనులు అప్పగించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగు మహా జాతరకు క్యూలైన్ల షెడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఉంది. కానీ సంబంధిత పిఆర్ శాఖ అధికారులు, మంజూరి సుమారు సంవత్సరం కావస్తున్న, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముమ్మరంగా సాగకుండా, నత్తనడకన కొనసాగిస్తున్నారు. పనుల్లో వేగం పెంచాల్సి ఉండగా, పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం పిల్లర్ల స్థాయిలోనే పనులు సాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పొక్కలో నీరు నిండిపోయింది. మహా జాతరకు క్యూలైన్లను అందించాలి : మేడారం వచ్చే భక్తులకు శాశ్వత సౌకర్యార్థం ఎండ, వాన, నీడ కోసం క్యూలైన్లపై ఐజి షీట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచితేనే ఇక్కడికి వచ్చే భక్తులకు సేవలు అందుతాయి. లేదంటే అరకొర సౌకర్యాలతో భక్తులు ఇబ్బంది పడతారు. సంబంధిత అధికారులు, స్పందించి వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని పనులు ముమ్మరంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని, స్థానిక పూజారులు, భక్తులు కోరుతున్నారు. మహా జాతర ఇంకా సుమారు 7 నెలలు మాత్రమే ఉంది. డిసెంబర్ నుండి మేడారానికి భక్తులకు తాకిడి మొదలవుతుంది. ఈ ఆరేడు నెలలోనే పనులు పూర్తి చేస్తే డిసెంబర్ నెల వరకు భక్తులకు అందుబాటులోకి వస్తాయి. ఇంకా ఆలస్యం అయితే భక్తులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, లేదా కలెక్టర్ స్పందించి క్యూ లైన్ పనులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పూజారులు, భక్తులు కోరుకుంటున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

◆ జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ షరీఫ్



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 1:-** సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు. ప్రతినెల ఒకటిన మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా జూన్ ఒకటిన మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.లక్ష్మణ్, కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకుని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు . మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ వైద్యులు, జనరల్ సర్జన్, డాక్టర్ జె.రాజు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎండి బాలాజీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిరామ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్కే మోయిజ్, పల్మానాలజిస్ట్ డాక్టర్ విజేందర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రఫీ, దంత వైద్య నిపుణులు డాక్టర్ నాగునాయక్ , కంటి వైద్య నిపుణులు డాక్టర్ వికాస్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలలో జబ్బులు తెలుసుకొని ఉచిత సలహాలు సూచనలతో కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఫౌండేషన్ సేవలను గుర్తించి ఎంతోమంది సభ్యులుగా చేరి తమ సంస్థకి చేయూతనిస్తామన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, సత్యనారాయణ, నరేందర్ గౌడ్,చిన్న వెంకన్న, వడ్డే రాజు, ఆది రెడ్డి జానకి రామ్ రెడ్డి, రత్నం, ఇద్దయ్య, కోడి రెక్క మల్లయ్య, మట్టారెడ్డ,థైరో లాబరేటరీస్ టెక్నీషియన్లు లక్ష్మణ్, నీలా శ్రీనివాస్, యాదగిరి, ప్రభాకర్, కార్తీక్, కృష్ణ, సతీష్ లు ఉచితంగా బీపి, షుగర్ పరీక్షలను, అతి తక్కువ ఖర్చుతో థైరాయిడ్ టెస్టులు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షాహిర్, రాఘవ , శ్రీనివాస్ రెడ్డి, రషీద్, నవీన్, నాగరాజు, పాండునాయక్, రవీందర్, వంశీ, జగన్, సాయికుమార్, రమేష్, నగేష్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి పిరమిడ్ కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి/మహాముత్తారం జూన్1 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండల పిరమిడ్ సొసైటీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా దొంగల రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా బట్టు రవి, మండల ఉపాధ్యక్షులుగా పి. సతీష్, జి.సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రమేష్ కోశాధికారిగా హరిప్రసాద్, సెక్రెటరీగా పోడిశెట్టి ఓం ప్రకాష్, ప్రచార కార్యదర్శిగా బుడిగ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుగా గణేష్ పార్థు, కార్యదర్శి గా కోడం వెంకటేష్ లు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, వెంకటరాజం, సంతోష్, వంశీ, దిలీప్,ప్రేమ్ దేవ్, శ్రీధర్, నాగార్జున, యుగేంద్ర చారి, సంపత్ లు ఎన్నికయ్యారు.

## మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

**మహాముత్తారం జూన్ 1 నవభూమి:** మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా వాసం శాంతకుమారి, ఉపాధ్యక్షురాలుగా కలుగూరి మల్లక్క, కోశాధికారి గా బక్కతట్ల నాగరాణి, ప్రధాన కార్యదర్శిగా కల్వరి సమ్మక్క కార్యదర్శిగా బంధం నాగమణి లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా లక్ష్మి, పద్మ, పూజ, కల్పన, సునీత, దేవక్క తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు కురుసం తిరుపతి, గ్రామ యూత్ అధ్యక్షుడు బక్కతట్ల నగేష్, మాజీ ఉపసర్పంచ్ కల్లూరి దుర్గేష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, నాయకులు రాజయ్య, రాంబాబు, సమ్మయ్య, సీతయ్య, చంద్రమోహన్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బెల్టు కిక్కు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులు

**కల్వకుర్తి-నవభూమి :** చుక్క.. ముక్క..కిక్కు.. పల్లెల్లో నేడు ట్రెండ్‌గా మారిపోయింది. వేకువజాము మొదలు.. అర్ధరాత్రి వరకు.. చీప్ లిక్కర్ నుంచి కాస్లీ మందు వరకు.. ఏ బ్రాండ్ కావాలన్నా.. కేరాఫ్ బెల్ట్‌షాపులుగా పరిస్థితి తయారైంది. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే బెల్ట్‌షాపుల ఊసే లేకుండా చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు నేడు అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు పెంచడంతోపాటు విచ్చలవిడిగా పేద, సామాన్య మందుబాబుల 'బెల్ట్' తీస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పట్టణాలు, పల్లెలు అన్న తేడా లేకుండా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. ప్రతి గ్రామంలో గల్లీకొక దుకాణం ఉందంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం, అధికారుల నిఘా లేకపోవడంతో బెల్ట్ దుకాణాల దందా జోరుగా సాగుతున్నది.ల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిన్న, పెద్ద గ్రామాలు కలుపుకొని దాదాపు 150 వరకు బెల్ట్ దుకాణాలు ఉన్నాయి. కల్వకుర్తి వంటి మున్సిపాలిటీలో సైతం బెల్టు దుకాణాలు ఉన్నాయంటే ఏ రేంజ్‌లో బెల్ట్ దుకాణాల హవా నడుస్తున్నదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. బెల్ట్ దుకాణాల వల్ల గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారిపోయింది. చాలా వరకు కిరాణ దుకాణాల్లోనే బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండడంతో ఎల్లప్పుడూ మద్యం అందుబాటులో ఉంటున్నది. బెల్టుషాపుల్లో సిట్టింగ్ సౌకర్యం, చికెన్, మటన్, తినుబండారాలు అందుబాటులో ఉంటున్నాయి.కూలీతో పాటు మద్యం..గ్రామాల్లో ప్రతి పనికి మద్యం ఇవ్వాల్సిందే. ఇదే క్రమంలో వరినాటు వేసేటప్పుడు కూలీలకు కూలితోపాటు మద్యానికి డబ్బులు ఇవ్వాల్సిందే. నాటు వేసిన కూలీలకు ఎకరాకు ఒక ఫుల్ బాటిల్ ఇ వ్వాలి. కలుపు దేవేటప్పుడు కూడా అదే పద్ధ తి. ఇలా ప్రతి పనికి డబ్బులతోపాటు మద్యం అలవాటుగా మారుతోంది. దీంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి.ెల్లారంగానే బెల్ట్ దుకాణాల వద్దకు..గామాల్లో బెల్ట్ దుకాణాలు అందుబాటులో ఉండటంతో తెల్లవారంగానే మందుబాబుల బెల్ట్ దుకాణాల వద్ద తచ్చాడుతున్నారు. సా యంత్రం కూలీ డబ్బులు చేతికి రాగానే నేరు గా బెల్ట్ దుకాణాలకు వెళు _న్నారు. మద్యంతోపాటు గుడుంబా కూడా బెల్ట్ దుకాణాల్లో అందుబాటులో ఉంటున్నది. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం వైన్స్ నుంచి మాత్రమే మద్యాన్ని కొనుగోలు చేయాలి. ఎక్కువ మొ త్తంలో మద్యాన్ని ఇండ్లల్లో నిల్వ ఉంచుకోకూడదు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచితే మద్యాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తారు.ఇంతటి కఠినమైన నిబంధనలు ఉన్నా బహిరంగంగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసుకొని మ ద్యం అమ్ముతున్నారంటే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతున్నది. కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, వంగూర్ మండలాల్లోని పలు గ్రామాల వ్యవసాయ పొలాల్లో గు డుంబా తయారు చేస్తారన్నది బహిరంగ రహస్యమే. మద్యం క్రయవిక్రయాలపై నిబంధనలు అమలు చేయాల్సిన ఎక్సైజ్‌శాఖ చూసీ చూడనట్లు ఉండటం వెనుక కారణం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పెద్దఎత్తున మద్యం దుకాణాల ద్వారా మామూళ్ల దందా జరుగుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల కారణంగానే బెల్ట్ దు కాణాల దందా సవ్యంగా సాగుతుందని యువజన సంఘాల నేత లు అంటున్నారు.బెల్ట్ షాపులను అరికడతాం,గ్రామీణ ప్రాంతాల్లో వెలిసిన మద్యం బెల్ట్ దుకాణాలను అరికడతాం. ఇప్పటికే ఈ షాపులపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నాం. విచ్చలవిడిగా వెలుస్తున్నాయని ఎవరు ఫిర్యాదు చేసినా దుకాణాదారులపై చర్యలు తీసుకుంటున్నాం. కేసులు సైతం నమోదు చేస్తున్నాం. మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందినా అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంత ప్రజలు మద్యం బెల్ట్ దుకాణాల నుంచి ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడినా నేరుగా జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చు.

## ఉమ్మడి జిల్లాలో రూ.123 కోట్లు పెండింగ్

**వరంగల్-నవభూమి:** అన్నదాతలను కాంగ్రెస్ సర్కారు ఆగం చేస్తున్నది. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. వానకాలం సాగు సీజన్ మొదలవుతున్నా ఇప్పటికీ యాసంగి వడ్లను పూర్తిగా కొనుగోలు చేయలేదు. సన్న వడ్లకు యాసంగిలోనూ క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్న ఒక్క రైతుకూ చెల్లించలేదు. వానకాలం ప్రారంభం కావడంతో పంటల సాగుకు రైతులకు పెట్టుబడి అవసరం ఉన్నది. ఈ పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో యాసంగిలో 6.60 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 2.47 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసింది. ఈ వడ్లకు సంబంధించిన రూ. 123 కోట్ల బోనస్ మొత్తం రైతులకు చెల్లించాల్సి ఉన్నది.నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడంతో పంటల సాగు ఈసారి త్వరగా మొదలవుతున్నది. పెట్టుబడి ఖర్చుల కోసం రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తేవాల్సి వస్తున్నది. దొడ్డు వడ్ల కంటే సన్న వడ్లు పండించడం కష్టమైన పని. సన్నాల పంట కాలం ఎక్కువగా ఉంటుంది. ఎరువులు, పురుగు మందుల రూపంలో ఈ పంట సాగుకు పెట్టుబడి అధికంగా అవుతుంది. దొడ్డు వడ్ల కంటే సన్న వడ్ల ఉత్పత్తి తక్కువ ఉంటుంది. రైతులు కష్టపడి పండించిన సన్న వడ్లకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1130 కొనుగోలు కేంద్రాల్లో 9.73 లక్షల వడ్లను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటి వరకు 6.15 లక్షల టన్నుల వడ్లను కొనుగోలు చేయగా, ఇందులో 2.47 లక్షల టన్నుల సన్న వడ్లున్నాయి. వీటికి సంబంధించి బోనస్ డబ్బులు తమ ఖాతాల్లో ఇంకా జమకాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్
సోమవారం
2,జూన్,2025

# హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి:కల్వ మనోహార్

**కల్వకుర్తి,జూన్01,నవభూమిన్యూస్:**-గత 40 రోజులుగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు సంయుక్తంగా నిర్వహించిన చిన్నారులకు గీతా పారాయణం కార్యక్రమం ముగింపు వేడుకలు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీకల్వ మనోహార్ మాట్లాడుతూ ఈరోజున సనాతన ధర్మం అమెరికా యూరప్ లాంటి విదేశాల్లో ఎంతో గొప్పగా కీర్తించబడుతుంది, కానీ ఇక్కడి యువత పాశ్చాత్య పోకడ పోవడం వలన సనాతన ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారు సనాతన ధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.చిన్నారులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని వచ్చే ఏడాది మరింత అద్భుతంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేతగుర్రాల రాంభూపాల్ రెడ్డి చిన్నారులకు బహుమతులు అందచేసి, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్వ మనోహార్ సమయాన్ని డబ్బును వెచ్చించి ఎంతో మహోన్నతమైన కార్యక్రమం చేపట్టారు.ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో అదృష్టం ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, వరలక్ష్మి, తిరుపతయ్య, బృంగి శీను, రవిచంద్ర, కొండూరు శీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, కల్వ హరి, నర్సిరెడ్డి, గన్నోజు బాబిదేవ్, బోడ యాదగిరి, చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మలో పాల్గొన్న గోమాసే సచిన్



**మహాముత్తారం జూన్ 1 నవభూమి:** మహా ముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో ఒడెడ్ మాజీ సర్పంచ్ బక్క రావు తల్లి జిల్లెల్ల రాజమ్మ దశదిన కర్మలో నేతకాని జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గోమాస సచిన్ పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తించి వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు అక్రమ్ భాయ్, నాగరాజు, ఆలోత్ రూబీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాజు, రాంచంధర్, రవీందర్ పాల్గొన్నారు.

## నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 01:** నేడు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు.తదుపరి వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం రగడ..!

### ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు





**పాలకుర్తి నవభూమి జూన్ 01:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహ గద్దె వద్దాఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ముదిరిన తెలంగాణ తల్లి విగ్రహ గద్దె పంచాయతీ.పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పోలీస్ స్టేషన్ కు భారీ ర్యాలీ గా వస్తున్న, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావును పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య తోపులాటలు.ఈ తోపులాటలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు స్వల్ప అస్వస్థతకు గురవ్వగా బీఆర్ ఎస్ నాయకులు ఆందోళనకు గురైనారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు మాట్లాడుతూ..ఓటు హక్కు లేని ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డి కి పోలీస్ స్టేషన్లో రాచా మర్యాదలు.మాజీ మంత్రి సతీమణి ని పోలీస్ స్టేషన్ గేటు దగ్గర అపుతారా...?పోలీస్ స్టేషన్ హ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ హ..?బిఆర్ఎస్ హయాంలో సమర్ధవంతమైన పాలన కొనసాగింది.కాంగ్రెస్ హయాంలో అక్రమ అరెస్టులు, కార్యకర్తల పై దాడులు.న్ని రాసిపెట్టుకుంటున్నాము వడ్డీ తో సహా చెల్లిస్తాం.చివరికి ఉద్రిక్త వాతావరణం లో పార్టీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిటిషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలం తెలంగాణ సాధన

### నివాళులర్పించించిన నేతలు

**మిర్యాలగూడ నవభూమి జూన్ 1:-**అమరవీరుల త్యాగ ఫలంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమయిందని మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్, తెలంగాణా ఉద్యమకారులు నారాయణరెడ్డి,డేగ వీటి,సాగర్ లు తెలిపారు. తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల స్థూపం నిర్మాణ కమిటి ఆద్వర్యంలో ఆదివారం అమరవీరుల జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తేనే న్యాయం చేసిన వారు అవుతారన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్,అరుణ,వెంకన్న,బంటు వెంకటేశ్వర్లు,దాసరాజు జయరాజు ,చేగొండి మురళీ యాదవ్,బిఆర్ఎస్ విద్యార్ధి విభాగం రాష్ట్ర కార్యదర్శి షోయబ్,ఖాదర్,హరి,రమేష్,వంశీ పాల్గొన్నారు.



### కొండా లక్ష్మణ్ బాపూజీని

# తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

◆ తెలంగాణ కోసం 97 ఏళ్ల వయస్సులో తెలంగాణ వ్యాప్త బస్సుయాత్ర, ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలో నిరాహార దీక్ష చేపట్టిన పోరాట యోధుడు



**పాలకుర్తి నవభూమి జూన్ 01:**ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ.స్వాతంత్ర పోరాట యోధులు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరుతూ పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు .ఈ సమావేశంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ లు పాల్గొని మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమ నాయకుడని, దేశం కోసం, రాష్ట్రం కోసం సేవలు చేసిన కుటుంబం అని, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, అదే విధంగా బడుగు, బలహీనవర్గాల దళిత వర్గాల ఉన్నతికి కృషి చేసిన బహుజన నాయకుడని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతీపిత గా ప్రస్థావించినందున బహుజన వర్గాల తరుపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు అని అన్నారు, అదే విధంగా తెలంగాణ జాతీపిత గా అధికారికంగా ప్రకటించాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని తెలంగాణ జాతిపిత గా ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పద్మశాలి సంఘ నాయకులు కాటబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, కామారపు సునీల్, చిదురాల ధనుంజయ, చిలుకమారి ఉప్పలయ్య, పెనుగొండ సోమేశ్వర్,పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలుకమారి వరప్రసాద్, చిదురాల మార్కండేయ, చిలుకమారి రమేష్, వైట్ల శ్రీహరి, కూరపాటి రాజు, వైట్ల రాజు, దుస్సా శివ, పెనుగొండ సోమశేఖర్, కూరపాటి అరుణ్, పోగు ఆంజనేయులు, తాళ్లపెల్లి నరేష్, ఈగ శ్రీను, చిలుకమారి శ్రీధర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు



**గద్వాల,నవభూమి::** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమకు కష్టాలు దాపురించాయని రైతులు వాపోతున్నారు. విత్తనాలు కొనుగోలు మొదలు కష్టపడి పండించిన పంట అమ్ముకోవడం వరకు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రస్తుతం వానకాల పంటల సీజన్ ప్రారంభం కాగా.. సీడ్ ఆర్గనైజర్లు రైతులను మోసం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జోగులాంబ గద్వాల కలెక్టరేట్ ఎదుట రైతులంతా ఆందోళనకు దిగారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ రంజిత్కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీగా కర్షకులు పెద్ద సంఖ్యలో ఐడీవోసీ వద్దకు చేరుకొని మోకాళ్లపై కూర్చొని నిరసన తెలియజేశారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీడ్ పత్తి రైతులకు జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ పత్తి రైతులపై జరుగుతున్న మోసాన్ని అరికట్టడంలో అటు వ్యవసాయశాఖ అధికారులు, ఇటు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కంపెనీలు, ఆర్గనైజర్లు ప్రతి ఏడాది ఏదో రూపంలో రైతులను ముంచుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుత సీజన్కు సంబంధించి కొన్ని కంపెనీలు ప్యాకెట్ ధర తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాయని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ధరలు ఉండాలి కానీ.. కంపెనీలు ధరలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు.అన్నదాతలు కష్టపడి విత్తన పత్తి పండించి ఆర్గనైజర్లకు ఇస్తే వారు కంపెనీకు ఇస్తే జీవోటీ పేరుతో విత్తనాలు శాంపిల్స్ తీసి పాస్ అయినా ఫెయిల్ అయ్యాయని అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇలా రైతులకు డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్లతోపాటు కంపెనీలు వేధింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రైతులకు సంబంధించి ఫెయిల్ అయిన విత్తనాలకు రీ శాంపిల్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గద్వాల జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో 35 వేల మంది రైతులు సీడ్ విత్తన పత్తి సాగు చేస్తున్నారని తెలిపారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ విత్తనాలను ఆర్గనైజర్లు రైతులకు ఇవ్వడం లేదని ఆరోపించారు.కంపెనీలతో రైతులకు నేరుగా సంబంధాలు లేకపోవడం వల్ల ఆర్గనైజర్లు విత్తన ప్యాకెట్ ధరల విషయంలోనూ.. అడ్వాన్స్లు ఇచ్చే విషయంలోనూ.. రైతులను పలు రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. రైతులు పంట పండించిన తర్వాత డిసెంబర్ నెలలో ఆర్గనైజర్ల ద్వారా ఆయా కంపెనీలకు రైతులు విత్తన పత్తి ఇస్తున్నారని, అయితే ఈ విధంగా సేకరించిన పత్తి విత్తనాలకు జీవోటీ పరీక్ష నిర్వహించి ఫలితాలు రావడానికి రెండు నెలలు గడువు ఉంటుందని చెప్పారు.అయితే ఆర్గనైజర్లు మాత్రం మళ్లీ పంట సాగు చేసే వరకు రైతులకు వారు ఇచ్చిన విత్తనాల ఫలితాలు మాత్రం చెప్పకుండా.. పెట్టుబడి రూపంలో వారికి ఇచ్చిన అప్పుపై అదనపు వడ్డీలు వ సూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది రైతులను మోసం చేయడమే అన్నారు. జీవోటీ ఫలితాల్లో ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు చూయిస్తూ రైతులకు చెల్లించాల్సి నగదు చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఇలా విత్తన పత్తి రైతును ఆర్గనైజర్లు, కంపెనీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం చెందారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. మోసాలు జరగకుండా కంపెనీలు, రైతులతో నేరుగా ఒప్పందాలు చేసుకోవాలని.. 2022 నుంచి ఇప్పటి వరకు ఫెయిల్ అయిన విత్తనాలను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీలు, ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేశామని, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని వారిని ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు అన్యాయం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆందోళనలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ రౌడీయిజం



**పాలకుర్తి-నవభూమి :** జనగామ జిల్లా పాలకుర్తిలో కాంగ్రెస్ నేతలు తెలంగాణ తల్లి విగ్రహం పేర రాజకీయం చేయడం వివాదాస్పదమైంది. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి గొడవకు తెరలేపారు. గతంలో బీఆర్ఎస్ నిర్మించిన తెలంగాణ తల్లి గద్దెను అనుమతిలేకుండా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ప్రోద్బలంతో ఆక్రమించుకుని పునర్నిర్మాణానికి పూనుకున్నారు. దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల అంబేద్కర్ జయంతి రోజు దేవరుప్పులలో అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ప్రారంభించొద్దని కాంగ్రెస్ శ్రేణులు పోలీసులతో అడ్డుకుని రాజకీయం చేశారు. అంతకు ముందు కామారెడ్డిగూడెంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూల్చడానికి అధికారులు, కాంగ్రెస్ నాయకులు కుట్ర చేశారు. పాలకుర్తిలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపాన్ని కూల్చి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు పూనుకున్నారు. వీటిని మరువక ముందే ఎమ్మెల్యే అండదండలతో శనివారం కాంగ్రెస్ శ్రేణులు పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన తెలంగాణ తల్లి విగ్రహ గద్దెను ఆక్రమించుకుని పునర్నిర్మాణానికి పూనుకున్నారు.దీనికి నిరసనగా పార్టీ శ్రేణులు గంట పాటు ధర్నా చేపట్టారు. గద్దె నిర్మాణాన్ని అడ్డుకునే క్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్కుమార్తో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎఫ్ఎస్సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్రెడ్డి వాగ్వావాదానికి దిగారు. బీఆర్ఎస్ నిర్మించిన గద్దెను కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకొని ఎమ్మెల్యే అండతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఎమ్మెల్యే కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.పాలకుర్తిలో పోలీసు పాలన పాలకుర్తిలో పోలీసు పాలన నడుస్తున్నదని, అధికార పార్టీ ఎమ్మెల్యే కనుసన్నుల్లో పని చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేస్తుంటే పోలీసులు పట్టించుకోలేదన్నారు. రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కుర్చీలు వేసుకుని అనుమతి లేని తెలంగాణ తల్లి గద్దె ని ర్మాణం చేస్తుంటే పోలీసులు కాపలా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి పోలీస్స్టేషన్కు వెళ్లి బీఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెట్టిస్తున్నదని నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ జోగు గోపీని పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని, వెంటనే విడుదల చేయాలని పోలీస్స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. తక్షణమే ఎమ్మెల్యే, పోలీసు ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి గద్దె నిర్మాణాన్ని ఆపాలని, లేకుంటే రేపు నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ధూమపానంతో ఆరోగ్యం నాశనం

**గద్వాల-నవభూమి :** ధూమపానం అలవాటు కాదని, అది ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వ మని సైకియాట్రిస్ట్ ప్రదీప్కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత డీఎంహెచ్ వో కార్యాలయ ఆవరణలో పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ.. సిగరెట్, గుట్కా, బీడీ వంటి పదార్థాల్లో నికోటిన్, టార్లాం టి విషపదార్థాలు ఉంటాయన్నారు. ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ఎటాక్, స్ట్రోక్, నోటిక్యాన్సర్ ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, ఎంసీహెచ్ సెంటర్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.పొగాకు సేవనం మరణశాసనమే గద్వాల టౌన్: పొగాకు సేవనం తనకుతా నుగా రాసుకునే మరణశాసనం వంటిదని గ ద్వాల బ్రహ్మకుమారి కేంద్రం ఇన్చార్జి మంజుల అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకుని బ్రహ్మకుమారీస్ ఆధ్వ ర్యంలో రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మెడికల్ వింగ్ విభాగం తరఫున శని వారం పట్టణంలోని రైల్వేస్టేషన్, పాతబస్టాండ్ సర్కిల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. పొగ తాగడంతో ప్రపంచ వ్యాప్తంగా రో జుకు సగటున 3,500 మంది మరణిస్తున్నట్లు గణాంకాలు చెబుతుండటం ఆందోళనకరమన్నా రు. రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్య క్ర మంలో రైల్వే ఆర్పీఎఫ్ ఏఎస్ఐ మహ్మద్ అస దుల్లా, పాతబస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ దశరథ్లు మాట్లాడుతూ పొగాకు సేవనంతో ఎదురయ్యే అనారోగ్యం, ప్రాణాంతక సమస్యల గురించి వివరించారు.ధూమపానం ప్రాణాంతకంగద్వాల సర్కిల్: ధూమపాన అలవాటు వ్యక్తి కి అత్యంత ప్రాణాంతకమని అదనపు సీనియర్ సివిల్ న్యాయాధికారి టీ.లక్ష్మి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులో శనివారం జిల్లా న్యా య సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమానికి న్యాయాధికారి హాజరై మాట్లాడారు. ఆరోగ్య విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అనంతరం ప్రజలచేత నిషేధ ధ్రుడ సంకల్ప ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యా యాధికారి ఎన్వీహెచ్ పూజిత, న్యాయవాదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## న్యూజిలాండ్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 1:-** న్యూజిలాండ్ లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. భారత ప్రభుత్వ కౌన్సలేట్ జనరల్ ఆక్లాండ్ డాక్టర్ మదన్ మోహన్ సేథీ పాల్గొని కార్యక్రమాలను తిలకించారు. తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంకు చెందిన ప్రముఖ నేత్ర నిధి వ్యవస్థాపకులు, మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత భోజనం అందించే లయన్ డైమండ్ మాషెట్టి శ్రీనివాస్, గీత కుమార్తె అయిన తెలంగాణ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కావ్య పృథ్వీరాజ్ కుమార్తె బృందాశ్రిని మెమెంటో అందించి కౌన్సిలేట్ జనరల్ సేథీ అభినందించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

### స్తూప విద్యుద్దీకరణలో ఆలస్యంతో వైరల్ చేసిన మాజీ చైర్మన్ భార్గవ్





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 1:-** కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సకలజనులు ఏకమై సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జూన్ 2న వేడుకల సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోనీ ప్రభుత్వ కార్యాలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని పూలతో అలంకరించి విద్యుద్దీపాలు, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సబ్ కలెక్టరేట్, సబ్ కలెక్టర్ బంగ్లా, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలు, జాతీయ నాయకులవిగ్రహాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. అమరవీరుల స్థూపాన్ని అలంకరించక పోవడంతో మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో పూలతో అలంకరన జరుగుతుండటంతో విద్యుదీకరణ ఆలస్యమైందని విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నామని కమిషనర్ ఎండి.యూసుఫ్, డిఇఇ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ లు తెలిపారు. అదేవిధంగా సకలజనులతో కలిసి సాధించిన తెలంగాణ రాష్ట్ర ఐకమత్యాన్ని చాటి చెప్పేందుకు ఉదయం 8:30 గంటలకు సబ్ కలెక్టరేట్ నుండి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారస్థులు, స్వచ్ఛంధ సంస్థలు, సకలజనులు పాల్గొననున్నారు.కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కె.శంకర్ నాయక్, డీఎస్పీ రాజశేఖర్ రాజు ఉన్నత అధికారులు పాల్గొనున్నారు.

## రైతు రుణమాఫీ, రైతుభరోసా వెంటనే విడుదల చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి

**మిర్యాలగూడ నవభూమి జూన్ 1:-** రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, మూడు సీజన్లకు సంబంధించిన రైతు భరోసా ఈ సీజన్లో వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల భాగంగా వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రైతు భరోసా మూడు సీజన్ నుండి పెండింగ్లో ఉందని ఈ వాన కాలం సీజన్తో కలుపుకొని వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతు భరోసా అందాక రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రెండు లక్షల లోపు పెండింగ్లో ఉన్న 12 వేల కోట్ల రుణమాఫీకి నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అందరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వాన కాలం సీజన్లో నకిలీ విత్తనాలను, పురుగుల మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు. భూసారాన్ని పెంచే జీలుగు ధరను ప్రభుత్వం భారీగా పెంచిందని అలా కాకుండా జీలుగు, పెసర, అలసందలను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం కనీసం మద్దతు ధర నిర్ణయించాలని, దాని అమలు కోసం గ్యారెంటీ చట్టాన్ని చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాయకులు వస్కుల సూర్యం, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, పర్వతం లింగయ్య, కృష్ణయ్య, రవి నాయక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ సోమవారం 2,జూన్,2025

## బీఎండబ్ల్యూ కారు కొనివ్వలేదని యువకుడి బలవన్మరణం!

**సిద్దిపేట-నవభూమి:** జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కనకయ్య కుమారుడు జానీ (21), తాను కోరుకున్న బీఎండబ్ల్యు కారును తండ్రి కొనివ్వలేదన్న మనస్తాపంతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.కొద్ది రోజుల క్రితం జానీ బీఎండబ్ల్యు కారు కావాలని తండ్రిని అడిగాడు. అయితే అంత డబ్బు తన వద్ద లేదని, బదులుగా స్విఫ్ట్ కారు కొనిస్తానని కనకయ్య తెలిపాడు. ఈ క్రమంలో తండ్రి కొద్దిరోజుల క్రితం కుమారుడిని సిద్దిపేటలోని ఓ కార్ షోరూమ్‌కు తీసుకువెళ్లి స్విఫ్ట్ కారును చూపించాడు. అది నచ్చకపోవడంతో జానీ నిరాశతో ఇంటికి తిరిగి వచ్చేశాడు.తను కోరుకున్న కారు కొనివ్వలేదన్న మనస్తాపంతో జానీ పురుగు మందు తాగి మృతి చెందాడు.

# వైభవంగా ఆత్మీయ సమ్మేళనం

**తాడ్వాయి-నవభూమి:** మండల కేంద్రంలోని తాడ్వాయి ఆశ్రమ హైస్కూల్లో(ఏహెచ్ఎస్) ఆదివారం 1988- 89 లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 37 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తల్లడి లక్ష్మయ్య, కోగిల సారయ్య, కొమరం రామారావు, సరోజన, లక్ష్మణరావు, పమిడయ్య, గుమ్మడి ముత్తయ్య, రేగ నరేందర్ కుమార్, మీనా కుమారి, గంట కృష్ణారెడ్డి, రమేష్, బుర్ర రవి, ఎర్రం స్వామి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ప్రేమ కళ, స్వరూప, చంద్రకళ మరియు 30 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**మహాముత్తారం జూన్01 నవభూమి:** తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఒక చరిత్ర, తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది యువకులు పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఉద్యమంలో బలిదానం అయ్యారు. ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా జై తెలంగాణ అంటూ తెలంగాణ సాధన కొరకు అనేక పార్టీలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, రాజకీయ నాయకులు ఏకతాటిపై నడిచి చివరకు స్వరాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 అమరుల దినోత్సవం కాబట్టి వారి జ్ఞాపకార్థంగా ఆ తేదీనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుతూ వస్తుంది.

## నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాలి

### మంత్రి జూపల్లిని కోరిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి



**వీపనగండ్ల, జూన్ 2 నవభూమి:** వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాలకు చెందిన ప్రజలకు యువకులకు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతివారికి అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన నిరుద్యోగులను ఎంపిక చేసి ఇవ్వాలని అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన సిపిఎం వనపర్తి జిల్లా బృందం జిల్లా పరిధిలోని పలు సమస్యల పైన చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారిని గుర్తించి ఎలాంటి మధ్యవర్తుల ప్రవేశం లేకుండా ప్రభుత్వమే ప్రజలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా సంక్షేమ పథకాలకు అర్హులైన పేద మధ్యతరగతి కుటుంబాలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగం నోటిఫికేషన్ లిస్టు నియామకాలు చేపట్టిందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏం.బాల్య నాయక్ వెంకటయ్య, తదితరులు, ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మాత నల్ల పోచమ్మకు బోనాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి నవభూమి:** అమ్మ దయతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మాత నల్ల పోచమ్మ 19 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బోనాలు నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనం ఎత్తుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, ఉత్సవ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల్లో 40 మంది విద్యార్థుల డిబార్

**రామగిరి-నవభూమి :** ఎంజీ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో భాగంగా శనివారం జరిగిన 2వ సెమిస్టర్, 5వ సెమిస్టర్ పరీక్షలో 40మంది మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడుతుండగా స్కాడ్ బృందాలు డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. 2వ సెమిస్టర్ పరీక్షకు 8,188 మంది హాజరుకావాల్సి ఉం డగా 7,145 మంది హాజరు కాగా, 946మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలో 27మంది డిబారయ్యారు.రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో 2, శ్రీ హిందూలో 1, భువనగిరి జాగృతిలో 1, ఎస్ఎల్ఎన్ఎస్‌లో 1, నల్లగొండ కాకతీయలో 2, సిద్ధార్థలో 1, డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 1, మాల్‌లోని శ్రీవేంకటేశ్వరలో 6, మిర్యాలగూడ హసితలో 1, సూర్యాపేటలో రాకేశ్ బీఈడీ కళాశాలలో7, దేవరకొండలోని భవితలో నలుగురు డిబారయ్యారు. 5వ సెమిస్టర్ పరీక్షలకు 2,582 మంది హాజరుకావాల్సి ఉండగా 2,233మంది హాజరుకాగా 336 గైర్హా జరైన్నారు. ఈ పరీక్షలో 13 మంది డిబార్‌కాగా నల్లగొండ సిద్ధార్థలో 2, చౌటుప్పల్ మాతృశ్రీలో 1, హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిలో 1, సూర్యాపేటలోని సిద్ధార్థలో 1, స్పందనలో 1, రాకేశ్‌లో 1, భువనగిరి స్టాన్‌ఫర్‌లో 3, కోదాడలోని త్రివేణిలో 1, మిర్యాలగూడ హసితలో 1, విజేతలో 1 ఉన్నారు.

# భవనాలు శిథిలం.. బతుకులు భయం భయం

**భువనగిరి-నవభూమి:** నిజాం కాలం నాటి భవనాలు. కొన్ని కూలిపోగా, మరికొన్ని కూలిపోయే దశకు చేరుకున్నాయి. వర్షాకాలం ఆరంభం కావడంతో ఈ భవనాలు ఏ సమయంలో నేలమట్టమవుతాయోనన్న భయం ప్రజల్లో నెలకొంది. చాలా వరకు ప్రభుత్వ కార్యాలయాలు దశాబ్దాల క్రితం నాటి భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే ధ్వంసమైన భవనాల పై కప్పులు పెచ్చులూడుతుండగా, మరికొన్ని కురుస్తున్నాయి. వీటికితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానికులు ఉండే ఇళ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలి, ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పాత భవనాలను గుర్తించి, వాటిని కూల్చేయడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని శిథిల భవనాలపై భువనగిరి పట్టణ, మండల ప్రజలకు, రైతులకు రెవెన్యూ తదితర సేవలందించే భువనగిరి తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది, కార్యాలయానికి వివిధ రెవెన్యూ సేవల పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని పాలించే క్రమంలో భువనగిరి రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ఈస్థలంలో బ్రిటిష్ అధికారులు విడిది చేసేందుకు 1930 సంవత్సరంలో ఈ విశాల భవన నిర్మాణం చేపట్టి కార్యకలాపాలు కొనసాగించారు. అయితే 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఈ భవనాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు కొనసాగిస్తు వచ్చారు. కాగా భువనగిరి సబ్‌కలెక్టర్ కార్యాలయాన్ని జగదేవ్‌పూర్ రోడ్డులోని ప్రగతినగర్‌లో సొంత భవనం నిర్మించి, 1995 నవంబరు 10న ఈ కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అయితే అప్పటివరకు అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయాన్ని ఈ భవనంలోకి తరలించారు. కాలక్రమేణ ఈ భవనంలో పై కప్పు శిథిలావస్థకు చేరడం, చిన్నపాటి వర్షానికి తహసీల్దార్ కార్యాలయంతోపాటు పలు వివిధ విభాగాలకు చెందిన గదులు కురుస్తుండడంతో తొమ్మిదేళ్ల క్రితం 2016లో అప్పటి ప్రభుత్వం నూతన కార్యాలయ నిర్మాణానికి రూ.కోటి20లక్షల నిధులను సీసీఎల్ఏ ద్వారా మంజూరు చేసింది. అయితే నెల రోజుల వ్యవధిలోనే నూతన జిల్లాల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీచేయడంతో స్థానిక ఆర్డీవోతోపాటు తహసీల్దార్, కలెక్టరేట్ కార్యాలయ ఏర్పాటుకోసం ముమ్మర ప్రయత్నం చేస్తూ తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణంపై జాప్యం జరగడంతోపాటు దృష్టి సారించలేదు. దీంతో ఆ నిధులు వెనక్కి వెళ్లాయి. వర్షాకాలంలో పైకప్పు నుంచి వరద నీరు గదుల్లోకి చేరడంతో చిన్నపాటి మరమ్మతులు చేపట్టి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఒక పక్క తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించేందుకు వచ్చిన కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి కూడా తీసుకొచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులు రాష్ట్ర



ఉన్నతాధికారులకు నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పలు దఫాలుగా నివేదికలు కూడా సమర్పిస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన తహసీల్దార్ కార్యాలయాన్ని నేల మట్టంచేసి నూతన కార్యాలయ నిర్మాణానికి చొరవ చూపాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ ఎన్.అంజిరెడ్డిని వివరణ కోరగా నిధుల మంజూరుకోసం జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామన్నారు. నిధులు మంజూరు కాగానే నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.పొంచి ఉన్న ప్రమాదర శిథి భవనాలతో పొంచి ఉన్న ప్రమాదర్ధ 35 భవనాలకు నోటీసులు జారీభువనగిరి టౌన్: వేసవిలోనూ కురుస్తున్న వరుస వర్షాలు, కొన్ని రోజుల్లో రానున్న వర్షాకాలం తో శిథిల భవనాల రూపంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ప్రమాదకరంగా ఉన్న కొన్ని ఇళ్లలో మాత్రమే కొంత మంది నివాసం ఉంటుండగా కూలడానికి సిద్ధంగా ఉన్న మిగతా శిథిల గృహాల్లో ఎవరు నివాసం ఉండనప్పటికీ వాటితో పరిసర ప్రాంతాల ప్రజలకు ము ప్పు పొంచి ఉంది. ఈ నేపథ్యంలో భువనగిరి మునిసిపల్ పట్టణ ప్రణాళిక విభాగం చేపట్టిన సర్వేలో ఇప్పటివరకు 35 శిథిల ఇళ్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీచేశారు. కొనసాగుతున్న సర్వేలో మరిన్ని ప్రమాదకర ఇళు వెలుగు చూస్తాయని అధికారులు అంటున్నా రు. ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను స్వయంగా కూల్చివేయండిలేదా మేమే కూల్చివేస్తామని నోటీసలలో పేర్కొంటున్నారు. ఆర్థిక స్తోమత ఉన్న యజమాను లు శిథిలగృహాలను కూల్చివేసి చార్జీలను వసూలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు మునిసిపల్ కమిషనర్ జి.రామలింగం, టీపీఎస్ నరేష్, టీపీబీవోలు ప్రవీణ్, వెంకట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేలో గుర్తించిన ప్రమాదకర గృహాలన్నింటినీ కూల్చివేయాలని మునిసిపల్ యంత్రాంగం భావిస్తున్నది. గత రెండు వర్షాకాలాలు, పట్టణ ప్రగతిలో భాగంగా సుమారు 30కిపైగా శిథిల భవనాలను తొలగించినట్లు మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు. అయితే గుర్తించిన శిథిల భవనాలతో ప్రమాదాల నివారణకు వర్షాకాలం ప్రారంభంలోపే తొలగించాలని స్థానికులు అంటున్నారు.యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మునిసిపాలిటీ పరిధిలోని 12 వార్డు ల్లో ఇప్పటివరకు 12 పాత భవనాలు గుర్తించినట్లు టౌన్ ప్లానింగ్ ఇన్‌చార్జ్ అధికారి నర్సింహులు తెలిపారు. వారందరికీ మున్సిపాలిటీ ద్వారా నోటీసులు జారీ చేశామన్నారు. భవనాల్లో నివసిస్తున్న 12 కుటుంబాల్లో సుమారు 60 మం ది నివసిస్తున్నట్లు, ఇందులో నివసిస్తే ప్రమాదం ఉంటుందని వారికి వివరించినట్లు చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలో లేవని చెప్పారు.ఆరు దశాబ్దాల నాటి భవనం..చౌటుప్పల్ టౌన్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన పంచాయతీరాజ్ శాఖ భవన సముదాయం శిథిలావస్థకు చేరింది. వర్షాలకు భవన సముదాయం కూలి పోయే పరిస్థితి నెలకొనడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రూ.కోట్ల విలువైన భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవనాల పైభాగంలో చెట్లు పెరుగుతుండడం, ఆ చెట్ల వేర్లు స్లాబ్‌ను చీల్చుకొని రెండు గదుల్లోకి జారి నిండా అల్లుకున్నాయి. గోడలు సైతం పగుళ్లు వచ్చాయి. ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో పాములు, తేళ్లు దర్శనమిస్తున్నాయి. భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ భవన సముదాయాన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.20 ఏళ్లుగా నిరుపయోగంగా..20 ఏళ్లుగా ఈ భవన సముదాయం నిరుపయోగంగా ఉండడంతో శిథిలావస్థకు చేరింది. దీనికి సంబంధించిన ఒక భవనాన్ని ప్రైవేట్ వ్యక్తి కబ్జాచేసి నివాసముంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని అధికారులు స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.శిథిలావస్థలో ఉన్న భవనాల గుర్తింపు వర్షాలు కురిసి ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేయడం తప్ప, ముందస్తుగా ప్రమాదాలను గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవడం అన్నది ప్రభుత్వ అధికారుల్లో కొరవడింది. పైనుంచి ఆదేశాలు వస్తేనే కింది స్థాయిలో పాటిస్తారు. వర్షాకాలం ప్రారంభమైనా గ్రామాలు, మునిసిపాలిటీల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించడం ఇంకా ప్రారంభంకాలేదు. మోత్కూరు మండలంలోని గ్రామాల్లో, మోత్కూరు మునిసిపాలిటీల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లు ఎన్ని ఉన్నాయి?, వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు కూలి నష్టం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించినప్పుడు వారినుంచి సరైన సమాధానం రాలేదు. గత ఏడాది శిథిలావస్థలో ఉండి, ప్రమాదకరంగా ఉన్నాయని గుర్తించి ఇళ్లలో మనుషులు నివసించడం లేదుగాని, వర్షాలకు అవి కూలితే ప్రమాదమని వాటిని తొలగించడం లేదు. ఈ ఏడాది శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తింపు ఇంకా ప్రారంభం కాలేదని తెలిసింది. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించాలని ఇటీవలే వార్డు ఆఫీసర్లను ఆదేశించినట్లు మోత్కూరు మునిసిపల్ కమిషనర్ కె.సతీషకుమార్ తెలిపారు. మునిసిపాలిటీలో ఇప్పటికి 12 ఇళ్లు శిథిలావస్థలో ఉన్నట్లు గుర్తించామన్నారు.

# 12న పాఠశాలలు ప్రారంభం

**మోత్కూరు-నవభూమి:** ఎండల వేడి తగ్గి వాతావరణం చల్లబడుతుండగా, విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు జూన్ 'ఫీవర్' మొదలైంది. వేసవి సెలవులు ముగి సి మరో 12 రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పిల్లల చదువులు, పంటల సాగు ఖర్చు తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు కంటిమీద కునుకు కరువవుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో డొనేషన్లు, వార్షిక ఫీజులు, హాస్టల్ ఫీజులు మొదలు యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బస్సు చార్జీలు తదితర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.ప్రైవేట్ విద్యారంగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఏటా ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇస్తున్నా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా నాణ్యమైన బోధన లభించదేమోనన్న అనుమానంతో తల్లిదండ్రులు ఆ వైపు వెళ్లకుండా అప్పు చేసైనా సరే ప్రైవేట్ విద్య వైపే మొగ్గు చూపుతున్నారు.ముగియనున్న వేసవి సెలవులు మరో 12 రోజుల్లో వేసవి సెలవులు ముగిసి విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అడ్మిషన్ల సందడి మొదలైంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఖర్చుల ఆందోళన మొదలైంది. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతున్నది. గ్రామీణ ప్రాంతా ల పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వర కు ఆయా పాఠశాల, చదివే తరగతిని బట్టి రూ.15,000 నుంచి రూ.50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, బస్సు చార్జీలు అంటూ అదనంగా మోతమోగిస్తున్నారు. కొందరు ఎక్కువ వేతనం కలిగిన ఉద్యోగులు, ఇతర ఆదాయ వనరులు ఉన్నవారు హైదరాబాద్ లాంటి నగరాల్లో చదివిస్తున్నారు. ఇక అక్కడయితే నర్సరీకి రూ.40,000, 1వ తరగతికి రూ.లక్ష చొప్పున ఫీజు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, యూనిఫాం, పుస్తకాలు తదితర ఖర్చులు అదనం.ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లోనూ కళాశాల ను బట్టి ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులు కూడా భారీగానే పెరిగాయి. పిల్లలకు చదువు కొనాల్సిన పరిస్థితి ఏర్పడటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులకు జూన్ వస్తుందంటేనే ఒంట్లో వణుకు పుడుతోంది.రైతులపై



సాగు భారం...రైతులకు జూన్‌లోనే వానాకాలం పంటల సీజన్ ప్రారంభమవుతుంది. మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం చేయడం, విత్తనాలు కొనడం, విత్తడానికి కూలి, వరి విత్తనాల కొనుగోలు, నార్లు పోయడం, నాట్లు, ఎరువులు తదితర ఖర్చులు జూన్‌లో ఉంటాయి. ఒక్కో రైతు జూన్‌లో సాగు విస్తీర్ణాన్ని బట్టి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. చదువుకునే పిల్లలు ఉన్న రైతులకైతే ఇటు పంటల సాగు పెట్టుబడితో పాటు అటు పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ఆందోళన కలిగిస్తోంది.ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇచ్చినా ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉచితంగా ఇచ్చినా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందన్న భావనతో అటుగానే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారెందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభిస్తే అందులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఎందుకు పంపుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదంటున్నారు. తామే చదువుకోక చాకిరీ చేస్తున్నామని, కష్టమైనా, నిష్టూరమైనా పిల్లలను మంచిగా చదివి ంచాలంటూ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూ పుతున్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ఫీజులను, ఇతర ఖర్చులు నియంత్రిస్తే కొంతమేలు జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# సీఎం సభా స్థలం మార్పు


**తుర్కపల్లి-నవభూమి:** సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని తిర్మలాపూర్‌కు మార్చారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రిలోని పెట్రోల్ బంక్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించాలని రెండు రోజుల క్రితం అనుకున్నారు. ముందుగా ఖరారు చేసిన స్థలం సమాంతరంగా లేకపోవడం, పక్కనే పెట్రోల్ బంక్ ఉండడంతో సభ ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇవ్వలేదు. దీంతో అధికారులు సభా స్థలాన్ని మార్చారు. జూన్ 6న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుర్కపల్లి మండలం తిర్మలాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అక్కడే ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈమేరకు తుర్కపల్లి మండలం తిర్మలాపూర్‌లో బహిరంగ సభకు సంబంధించిన స్థలంతోపాటు హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను శనివారం కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖలతోపాటు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. తిర్మలాపూర్ గ్రామంలోని అంజన్నగుట్ట సమీపంలోని భువనగిరి- గజ్వేల్ రహదారి పక్కన సీఎం సభకు అనుకూలమైన స్థలంగా గుర్తించారు. సభ నిర్వహణకు సంబంధించిన పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాసనాయుడు, తహసీల్దార్ దేశ్యానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అంకిత భావంతో



పని చేసినప్పుడే గుర్తింపు ఉద్యోగులు అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీలక్ష్మిబాయి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. రికార్డ్ అసిస్టెంట్ నుంచి వివిధ హోదాలో పని చేసి ఎంపీడీవో స్థాయికి ఎదగడంతోపాటు అనతి కాలంలోనే మండల ప్రజల మన్ననలు పొందడం ఆమె అంకిత భావానికి నిదర్శనమన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్యమహేందర్‌రెడ్డి, సీఈవో రాఘవేందర్‌రావు, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, టీజీవో రాష్ట్ర కోషాధికారి ఉపేందర్‌రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ ప్రసాద్, ఎంపీడీఓల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, బాలరాజ్‌రెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్ పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి:** శ్రీ మాత నల్ల పోచమ్మ దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలనిఅమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంఘం ఉత్సవ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి, పట్టణ పార్టీ కో కొన్వీనర్ గడ్డమీది. కృష్ణ గౌడ్, నాయకులు బట్టి. ఉదయ్, అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోయిన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి





**ఇబ్రహీంపట్నం, జూన్ 1 (నవభూమి ప్రతినిధి):** గతంలో కురిసిన వర్షాలకు ఇండ్లు కోల్పోయిన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మీసాల తండా వసూలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఆదివారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను యాచారం మండలం కేస్లీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మీసాల తండా శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ యూత్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గతంలో కురిసిన వర్షాలకు నిరుపేదల ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. ఇటీవల మండలానికి కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లలో ఒక్కటి కూడా తమ తండా గిరిజనులకు కేటాయించలేదని అన్నారు. కావున ఎమ్మెల్యే చొరవ తీసుకుని నిరుపేద గిరిజనులకు ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసాల తండా ప్రసన్నాంజనేయ యూత్ అధ్యక్షులు నేనావత్ యాదగిరి, ఉపాధ్యక్షులు నేనావత్ రాజేందర్, కోశాధికారి నేనావత్ నరేందర్, సలహా దారులు నేనావత్ రాందాస్ సభ్యులు డాక్టర్ నేనావత్ జ్యోతి జైపాల్ నాయక్, రాములు, బావోజీ, నేనావత్ రాజ్ కుమార్, రాంజీ, నేనావత్ గోపాల్, సీతారాం, ఈశ్వర్, విజయ్, జగదీష్, రమేష్, మోతీలాల్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.